నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 6, మే 2024 8 పేజీలు




## ఈవీఎం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ హరిచందన

2లో...



# మోత మోగుతున్న మైకులు





- హోరెత్తిస్తున్న పాటల జోరు
- ఓటు వేయాలని ఫోన్లో అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- తీవ్ర ఎండలతో కొత్త పుంతలు తొక్కుతున్న ప్రచారం
- నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నడ్డా రాక

ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల ప్రచార గుడువు సమీపిస్తుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎక్కడ చూసిన మైకులు మోత మోగుతుంది. పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గల్లీ గల్లీలో ఒకవైపు మైకులు, మరోవైపు పాటలతో అదరగొడుతున్నారు. ఆయా పార్టీల ప్రధాన నాయకులు, అభ్యర్థులపై రాసిన పాటలను ఆలపిస్తూ ఉత్తేజాన్ని నింపుతున్నారు. కరపత్రాలు, వాల్ పోస్టర్లు గోడలకు అంటిస్తున్నారు. గుర్తులను పోస్టర్లలో ముద్రించి ప్రచారాన్ని వేగవంతం చేశారు. తీవ్ర ఎండల దృశ్య ఎక్కువగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటి ప్రచారము నిర్వహించడంతోపాటు కరపత్రాలు పంపిణీ, వాల్ పోస్టర్లు గోడలకు అంటించడం, ఇంటింటికి తిరిగి గుర్తులు చూపిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓటర్లుకు పోల్ చిట్టీల పంపిణీ కూడా పూర్తయింది.

2లో...

## అన్నదాతలకు కడగండ్లు మిగిల్చిన వడగండ్లు

- పిడుగుపాటుకు పాడిగేద మృతి
- అకాల వర్షాలతో తడిసి ముద్దైన ధాన్యం రాశులు
- లబోదిబోమంటున్న అన్నదాతలు

వివరాలు 2 లో..







గుండాల ప్రభాతవార్త: ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన అన్నదాతలకు కడగండ్లు మిగిల్చాయి. మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో పిడుగుపాటుకు గుర్రై జక్కుల యాదయ్యకు చెందిన పాడి గేదె అక్కడికక్కడే చనిపోయింది. ఇది ఇలా ఉండగా అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్ద అయింది. మండలంలోని వస్తా కొండూరు, పెద్దపడిశాల, తుర్కలషాపురం, గుండాల, సుద్దాల, బ్రాహ్మణపల్లి, మరిపడిగ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్ద అయింది. గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరద ప్రవాహానికి కొంతమంది రైతుల ధాన్యం కొట్టుకుపోయింది.

## చౌటుప్పల్‌లో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు కుమార్ రాకేష్ రంజన్



16లో...

## అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



16వ పేజీలో...

# మోత మోగుతున్న మైకులు

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాల కల్పన పూర్తి గావవించడంతో ఇక ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. వివిధ పార్టీల అభ్యర్థులపై రాసిన పాటలు ప్రచారంలో వినియోగిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు మండల స్థాయిలో సమీక్షలను నిర్వహిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా పలు మండలాల్లో అభ్యర్థులు ఇంకా ప్రచారము పూర్తి చేయలేదు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి లోక్‌సభ స్థానాల పరిధిలో అభ్యర్థులు అన్ని మండలాలను ఇంకా చుట్టుముట్టలేదు. ఈ నెల 11 సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో అన్ని మండలాలను పర్యటించేందుకు కృషి చేస్తున్నారు. వీలుపడని మండలాల్లో సమీక్షల నిర్వహిస్తూ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ప్రచారం చేపట్టారు. అంతేకాకుండా అభ్యర్థులు ఫోన్ల ద్వారా కూడా ప్రచారం చేస్తున్నారు. ఫోన్లో ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎండ వేడిమి కారణంగా ఓటర్లను కలవలేక కొత్త ప్రచారానికి తెర లేపారు. ఈ సారి ప్రచారము కొత్తవుంతలు తొక్కుతుంది. బీజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా నేడు నల్లగొండ, బోనగిరి జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఆ పార్టీ అభ్యర్థులు, నాయకులు కార్యక్రమ విజయవంతంపై దృష్టి సారించారు. రెండు లోక్‌సభ స్థానాల్లో ఆధిపత్యాన్ని నిలుపుకోవాలని బీజెపి మొదటి నుంచి ప్రయత్నిస్తుంది. కాంగ్రెస్ తరపున జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదటి నుంచి నరంతరం శ్రమిస్తున్నారు. రెండు స్థానాల్లో కాంగ్రెస్ జెండాను ఎగిరేసే దిశగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ పక్షాన మాజీ మంత్రి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాసభల్లో పాల్గొంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పర్యటించిన సంగతి తెలిసిందే. తర్వాత జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థుల గెలుపు బాధ్యతను భుజస్కందాలపై వేసుకొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సోషల్ మీడియాలో కూడా ప్రచారాలు చేపట్టారు. ఎక్కువగా కార్నర్ సమావేశాలకు ప్రాధాననయత కల్పిస్తూ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఈ నెల 4,5న రెండు రోజులపాటు హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టారు. మిగిలిపోయిన వారు ఈ నెల 8న హోమ్ ఓటింగ్ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో వృద్ధులు 243 మంది, దివ్యాంగులు 261 మంది, సర్వీస్ ఓటర్లు నలుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు. భువనగిరి లోక్‌సభ పరిదధిలో 76 మంది వృద్ధులు, 60 మంది దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు లోక్‌సభ స్థానాల పరిదధిలో 692 మంది ఓటర్లు ఉండగా 644 మంది ఓటుకు వినియోగగించుకున్నారు. మిగిలిన వారు ఈ నెల 8న హోమ్ ఓటింగ్ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇది ఇలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా పై నిఘా పెంచారు. వస్తున్న పోస్టులపై నిగా ఉంచి క్షుణ్ణంగా పరిశీలిసున్నారు. ఎక్కడైనా ఓటర్లకు పోల్ చిట్టీలు పంచకపోతే ఈ నెల 8లోపు పూర్తి గావించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా ఒకవైపు అధికారులు, మరోవైపు వివిధ పార్టీల నాయకులు కృషి చేస్తున్నారు.

## ఈవీఎం కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ హరిచందన



**మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల కేంద్రాన్ని అదివారం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు అమె తెలిపారు. ఈవీఎంల కమిషనింగ్, పోస్టల్ బ్యాలెట్ తీరును పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఈవీఎంలో సాంకేతిక సమస్యలపై నిపుణులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటును హక్కును సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. వృద్ధులు, వికలాంగులు ఇంటి నుండి ఓటు వేసేలా సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అమె అర్డీఓ శ్రీనివాస్‌రావు, తహశీల్దార్ హరిబాబు, సీనియర్ అసిస్టెంట్ కల్పన, అర్ఐలున్నారు.

# అన్నదాతలకు కడగండ్లు మిగిల్చిన వడగండ్లు









మొదటి పేజీ తరువాయి

గత 25 రోజులుగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రవాణా సౌకర్యం లేకపోవడంతో బస్తాలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే నిలిచిపోయి ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు పూర్తిగా తడిసి ముద్ద అయ్యాయి. ఫలితంగా వ్యవసాయ రైతాంగం కోలుకొని విధంగా నష్టపోయింది. ఈ అకాల వర్షాలతో అనేక గ్రామాల్లో మామిడి తోటలో మామిడికాయలు పూర్తిగా నేలరాలిపోయినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతో పాటు పిడుగుపాటుకు గురై గేదె చనిపోయిన రైతు జక్కుల యాదయ్య కుటుంబానికి పరిహారం అందించి ఆదుకోవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్ధినులను అభినందించిన డిఈఓ



**నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త**

మండలంలోని శ్రీ చేతన పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు శ్రీరామోజు సౌమ్యశ్రీ, బొబ్బలి గోపికలు ఇటీవలి విడుదలైన పది పలితాలలో 10 జిపిఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా విద్యాధికారి బి. భిక్షపతి వీరిని శాలువాలతో సన్మానించి అభినందించారు. 10 జిపిఏతో మంచి ఫలితం సాధించి తమ కులుంబానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చారని భవిష్యత్తులో అత్యున్నత శిఖరాలకు ఇదే విధంగా కష్టపడి ఎదగాలని వారిని ప్రోత్స హించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రమణారావు, నరసింహ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు,

# సంస్థాన్‌లో అకాల వర్షం.. అపార నష్టం

### పిడుగుపాటుకు రుగై కాడెడ్లు మృతి..

### భారీగా ద్వంసమైన పండ్ల తోటలు. కూలిపోయిన రేకుల షెడ్లు









**సంస్థాన్‌నారాయణపురం, మే 5 ప్రభాతవార్త :** సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్క సారిగా ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం అపార నష్టంను కలిగించింది. సర్వేల్ గ్రామంలో ఈదురు గాలులతో పలు భారీ వృక్షాలు విరిగిపోయాయి. రాకపోకలకు ఇబ్బందులు కలుగడంతో గ్రామస్తులు కూలిపోయిన చెట్లను తొలగించారు. గుజ్జ గ్రామంలో పిడుగుపాటుకు గురై చాపల వెంకటేశం వ్యవసాయ బావి వద్ద కట్టేసిన రెండు కాడెడ్లు మృత్యువాత పడ్డాయి. అదే విధంగా మండలంలోని గాంధీ నగర్ తండా, వెంకంబావితండాల్లో విద్యుత్ స్ తంబాలు నేలకు ఒరిగాయి. దేశిడి నరేందర్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద మామిడి కాయలు పూర్తిగా రాలిపోయాయి. రేకుల షెడ్ పూర్తిగా ధ్వంసమైంది.

**Format C-I**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases.**

(As per the judgment dated zs" September, 2018, of Han 'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **Bandi Sanjay Kumar, H.No. 2-10-1525, Jyothi Nagar, Karimnagar.**

Name of political party: **Bharatiya Janata Party**

Name of Election : **House of People**

Name of Constituency: **0-3 Karimnagar**

I Bandi Sanjay Kumar, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl.No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | IV Additional MM, Medchal Malkajgiri Dist., at L.B.Nagar | Cr. No. 361 of 2024 | Under Investigation | 332, 353, 354, 143 R/w 149 of IPC, assaulted on the police party and obstructed them from discharging their lawful duty. |
| 2 | IV Additional MM, Medchal Malkajgiri Dist., at L.B.Nagar | Cr. No. 360 of 2024 | Under Investigation | 332, 353, 143 R/w 149 of IPC, assaulted on the police party and obstructed them from discharging their lawful duty. |
| 3 | JFCM Karimnagar | Cr. No. 681 of 2023 | Under Investigation | 153, 188, 171-F of IPC. assaulted on the police party and obstructed them from discharging their lawful duty. |
| 4 | VII MM Hayathnagar | Cr. No. 340 of 2023 | Under Investigation | 504 and 509 of IPC Main stream media causing a great distress and intended to cause harm |
| 5 | II AJCJ cum X AMM, Kukatpally | Cr. 250 of 2023 | Under Investigation | 153, 504, 505 (2) 509 and 354 of IPC Intended to create a writing and built hatred in two groups intentionally insulted modesty. |
| 6 | II AJCJ cum X AMM, Kukatpally | Cr. 234 of 2023 | Under Investigation | 354-A, 504, 509 of IPC Speaking in the press meet and trolling in the media news channels and intentionally insulted modesty |
| 7 | JFCM Nampally | CC. No. 7347 of 2023 | Summons | 354A, 504, 509 of IPC intention to provoke the breach of the peace |
| 8 | JFCM Karimnagar | Cr.No. 167 of 2023 | Under Investigation | 147, 452, 342, 353 R/w 149 of IPC Criminal Trespass and wrongful confinement |
| 9 | JFCM Malkajgiri | Cr. No. 159 of 2023 | Under Investigation | 504, 505, 509 of IPC Sec. 67 of IT Act. Using false content in Social media. |
| 10 | JFCM Nakerkal | Cr. No. 67 of 2020 | Under Investigation | 504, 505(1)(b), 509 of IPC Abusing MLC |
| 11 | IV Addl. JFCM (Juvenile Court, Hanmakonda | C.C.No.1871 of 2023 | For Transfer to MP MLAs court | U/Sec.420, 120B, 447, 501(1)(b) IPC Sec.66 (D) Information Technology , Sec.A & 6 Telanganap Public Expiation (Prevention of Mal Practices and Unfair Means) Act.<br>Cheating, Trespassed, Mal Practices, Violation of Information Technology Act. |
| 12 | JFCM Nidamanoor | Cr. No. 47 of 2023 | Under Investigation | 504, 505 (1) (b) 509 of IPC Disturbing the public peace and tranquillity. |
| 13 | JFCM Jogipet | Cr. No. 40 of 2023 | Under Investigation | 505 (2) 506 of IPC Making a false statement against Kavitha MLC |
| 14 | JFCM Tandur | Cr. 36 of 2023 | Under Investigation | 504, 506 (i)(ii) 509 IPC Disturb their dignity and also disturbing the public peace Tranquillity. |
| 15 | JFCM Karimnagar | Cr. No. 12 of 2023 | Under Investigation | 353, 188, 323, 427, 341, 506, 143, 147, 148 r/w 149 IPC, 3 DPPA, Assaulted on the Police Party and obstructed them from discharging their lawful duty. |
| 16 | VII MM, Hayathnagar | Cr.No.594 of 2022 | Under Investigation | 114, 504, 505 (2) r/w 109 IPC<br>Abetment, intention insult with intent to provide breach of peace |
| 17 | JFCM Bhongir | C.C. No. 602 of 2023 | For Transfer to MP MLAs court | 504 IPC and Sec. 7 of Religious institutions ( prevention of misuse) Act 1988. |
| 18 | JFCM Excise Court, Manoranjan Complex, Hyderabad. | C.C.No. 116 of 2023 | Examination | 188, 171C & 177E. Election bribery |
| 19 | ADDl.MM. Malkajgiri | Cr. 140 of 2022 | Under Investigation | 504, 509 IPC abusing. |
| 20 | II AJCJ cum X Addl. MM. Kukatpally | Cr. No. 69 of 2022 | Under Investigation | 504, 506 of IPC Threatened and abuse of speech |
| 21 | JFCM, Karimnagar | Cr.No.2 of 2022 | Under Investigation | U/Sec.147, 188, 341, 332 r/w 149 IPC, 51 (B) DMA, 3 PDPPA. Violating the guidelines of Coid-19, 3rd Wave, Voluntarily causing hurt to deter public servant from his duty. |
| 22 | JFCM, Karimnagar | Cr.No.1 of 2022 of | Under Investigation | U/Sec.147, 188, 341, r/w 149 IPC, 51 (B) DMA. Violating the guidelines of Coid-19, 3rd Wave |
| 23 | Addl. Jr. Civil Judge, Miryalguda | C.C.No. 4 of 2024 | For Transfer to MP MLAs court | 341, 143, 147, 188 R/w 149 of IPC Sec. 51 (B) DM Act. Conducing a meeting without permission and hurting the people by throwing stones |
| 24 | JFCM Excise Manorajan Complex, Hyderabad | C.C.No.310 of 2023 | Summons | U/Sec.188, 171 C and 505 IPC<br>Election bribery, disobedience to order duly promulgated by public servants |
| 25 | II Addl. Jr. Civil Judge, Miryalaguda | CC. No. 902 of 2022 | For Transfer to MP MLAs court | 341, 143, 147, 188 R/w 149 of IPC Sec. 51 (B) DM Act. Conducing a meeting without permission and hurting the people by throwing stones |
| 26 | JFCM Court, Suryapet | Cr.No.294 of 2021 | Under Investigation | Sec.143, 147, 148, 188, 171-A r/w 149 IPC |
| | | | | Conducted rally without any permission along with 30 to 40 vehicles violation Model Code of conduct in connection with election |
| 27 | JFCM Spl. Mobile, Nalgonda | Cr.No.283 of 2021 | Under Investigation | U/Sec.143, 188 r/w 149 of IPC<br>Violation of Covid-19 Rules |
| 28 | Addl. JFCM at Suryapet | C.C. No. 1164 of 2023 | Under Investigation | U/Sec.341, 188 r/w 34 IPC<br>Wrongful restraint, Disobedience to order duly promulgated by public servant |
| 29 | II Additional Jr. Civil Judge Miryalaguda | CC. No. 5 of 2024 | For Transfer to MP MLAs court | 143, 147, 188 R/w 149 of IPC conducting a meeting without permission and hurting the people by throwing the stones. |
| 30 | II Addl. Jr. Civil Judge, Miryalguda | C.C. No. 308 of 2023 | For Transfer to MP MLAs court | 332, 188, 143, 147 R/w 149 of IPC conducting a meeting without permission and hurting the people by throwing the stones. |
| 31 | Prl. JFCM, Suryapet | Cr.No.189 of 2021 | Under Investigation | U/Sec.143, 324, r/w 149 IPC<br>Visiting the land in Survey. No.540 at Guramgud Tanda along with Trib where police officer got injured |
| 32 | Prl. JFCM, Suryapet | Cr.No.188 of 2021 | Under Investigation | U/Sec.188 IPC<br>Without any permission took the rally which amounts to violation of Code of Election |
| 33 | JFCM Suryapet | Cr. 175 of 2021 | Under Investigation | 341, 427 IPC Tress Pass |
| 34 | JFCM Suryapet | Cr. 174 of 2021 | Under Investigation | 341, 427 IPC Tress Pass |
| 35 | JFCM Suryapet | Cr. 173 of 2021 | Under Investigation | 143, 147, 188 R/w 149 of IPC conducting a meeting without permission and hurting the people by throwing the stones |
| 36 | Prl. JFCM, Suryapet | C.C. 949 of 2023 | Under Investigation | U/Sec.188, r/w 34 IPC<br>Vehicle covey about 15 vehicles and without any permission and violation of Model code of Election |
| 37 | JFCM Huzurnagar | Cr.No.20 / 2021 | Under Investigation | U./Sec.143, 144, 147, 148, 332, 333 r/w 149 IPC 7(1) (a) CLA-1932<br>Vehicle covey about 15 vehicles and without any permission and violation of Model code of Election |
| 38 | II AJCJ Cum X MM at Kukatmpally. | Cr.No.963 of 2020 | Under Investigation | U/Sec.505 (1) (b) IPC<br>Violation of Law and Order. |
| 39 | JFCM Excise Court, Manorajnan Comples, Hyderabad. | C.C.No 380 of 2022 | Examination | U/Sec.505 (1) (c), 171-C, r/w R/w 171-F, 153a, IPC, 599 GHMC Act.<br>Attending meeting was held at SVIT Auditorium by BJP Party |
| 40 | JFCM Nidamanoor | C.C.No. 609 of 2022 | For Transfer to MP MLAs court | /Sec.188 of IPC<br>Disobedience to order duly promulgated by public servant |
| 41 | JFCM, Excise Court Mannoranjan Complex, Hyderabad | C.C.No.139 of 2022 | For Examination | U/Sec.188 IPC<br>Disobedience to order duly promulgated by public servant. |
| 42 | JFCM Vemulavada | C.C.No. 1416 of 2021 | For Transfer to MP MLAs court | U/Sec.188 IPC<br>Disobedience to order duly promulgated by public servant. |

B) Details about cases of conviction for criminal offences

| S.No. | Name of Court & date(s) of order(s) | Description of Offence (s) & punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL |

## బిజెపి జిల్లా కార్యదర్శిగా ఆలె చిరంజీవి

చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శిగా తంగడపల్లికి చెందిన ఆలె చిరంజీవి నియమితులయ్యారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తనపై నమ్మకంతో జిల్లా పార్టీ కార్యదర్శిగా నియమించడం తనపై మరింత భారం పెరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం వక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనను జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షులు భాస్కర్‌కు, ఇందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కడగంచి రమేష్, రామనగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్య, మండల, మున్సిపల్ అధ్యక్షులు మల్లేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డిలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఖాలేక్‌ను పరామర్శించిన మైనార్టీ నాయకుడు రహీం షరీఫ్

సంస్థాన్‌నారాయణపురం, మే 5 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఎండి.ఖాలేక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి.రహీం షరీఫ్ ఖాలేక్ ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. నిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడే ఖాలేక్‌ను స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అండగా ఉంటాడని ఆయన బరోసా ఇచ్చారు.

## ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు భయాందోళనలో ప్రజలు

### విద్యుత్ అంతరాయంతో తల్లడిల్లుతున్న ప్రజలు

నేరేడుచర్లటౌన్ మే 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని పాత రామాలయం వీధిలో ప్రతినిత్యం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం కన్నా ప్రస్తుత వేసవి కాలంలో ఎక్కువ వినియోగం జరుగుతుండటంతో మంటలు వస్తున్నట్లు దీంతో రాత్రి సమయంలో తరుచు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చ ర్యలు తీసుకోలేదని, ఎండ తీవ్రత, తీవ్రమైన వడగాలులతో పి ల్లలు, వృద్ధులు తల్లడిల్లుతుండగా మరోవైపు ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు వెలువడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, సంబందిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

...కంకణాల వెంకట్‌రెడ్డి



చింతపల్లి,5మే,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి శ్రీ కుర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవాలయాల అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కంకణాల వెంకట్‌రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం.మల్లేపల్లి మాజీ సర్పంచ్ మర్ల వెంకటయ్య, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య,బాదేపల్లి నిరంజన్, బొరిగం బాలకృష్ణ,సిమర్ల శ్రీను యాదవ్,గడిగ సైదులు, చందూరు అబ్బయ్య, వనం రాములు, బొడ్డు సైదులు, గునిగంటి అమర్నాథ్, శేఖర్, కోట్ల మహేందర్, గ్రామస్తులు హన్మంతు, కొప్పుల జంగయ్య, గడిగ నాగేష్, ఆంజనేయులు, నురుగూరి శేఖర్, పాల్గొన్నారు.

## బిసి నాయకులను గెలిపించుకుందాం

...ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాదిగ



చండూరు,5మే,ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గంగత అసెంబ్లీ ఎన్నికల ముందు బిసి సంఘం నాయకులు నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశాలలో పార్టీలకు అతీతంగా బిసి కర్తుతో పని చేయాలని నాయకులు సవాల్ విసిరి నేడు కొన్ని పార్టీల నాయకులు ప్రస్తుతం రెడ్డి నాయకులకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఇరిగి దుర్గాప్రసాద్ మాదిగ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో బిసి అభ్యర్థి క్యామ మల్లేశంకు పార్లమెంటుకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గ బిసి,ఎస్సీ ,ఎస్టీ అన్ని వర్గాల నాయకులు మీటింగులు , కమిటి సమావేశాలలో మాట్లాడిన మాటలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## ఆరుషి చికిత్సకు సాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

**నకిరేకల్, మే 5, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా, మునుగోడు మండలం, కొరటికల్ గ్రామానికి చెందిన ఐతగోని రవి, మమత దంపతుల కుమార్తె ఆరుషి (18నెలలు) వెన్నుపూసలో 8.4 సెంటీమీటర్ల గడ్డతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. రెక్కాడితే గాని డొక్కాడని ఈ నిరుపేద కుటుంబం బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఉంటున్నారు. నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో వారు అద్దెకు ఉంటున్న నివాసంకి వెళ్లి 20,200 రూపాయలు సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము 240 మంది ఒక వాట్సాప్ గ్రూపుగా ఏర్పాడి ప్రతి నెల 200 రూ డొనేట్ చేస్తూ వచ్చిన డబ్బులతో గత 42 నెలలగా ఇలా ఆపదలో ఉన్న వారికి ప్రతినెలా కొన్ని కుటుంబాలకు సహాయం అందిస్తున్నానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, బోడకుంటి శ్రీనివాస్, రవ్వ వెంకటేష్, మందుల శేఖర్, కిముడు కళావతి పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



## పిడుగుపాటుకు ఒకరు మృతి

అడ్డగూడూరు ప్రభాతవార్త:





పిడుగుపాటుకు ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిప్పలపల్లి బాలమల్లు(65) మేత కోసం పాడి గేదెను తన వ్యవసాయ బావి వద్దకు తోలుకెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ఈదురు గాలులు ప్రారంభమై వర్షం పడుతుండడంతో ఊరు ప్రక్కనే ఉన్న తన దొడ్డిలో ఆగారు. ఆ సమీపంలోనే పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన పాడి గేదె సైతం మృతి చెందింది. బాలమల్లుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఉరేసుకుని ఆత్మహత్య

బీబీనగర్, మే 5 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద గల దాబా వద్ద జుర్రు రాము(40) గత కొంత కాలం క్రితం కుమారుడు మృతి చెందిన నాటి నుంచి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురై ఆదివారం రాజు నిర్వహించే దాబా వెనుకబాగంలో ఉన్న వ్యవసాయ బావి వద్ద గల పశువుల రేకుల షెడ్‌లో దూలానికి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య జుర్రు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడి కుమారుడు గత మూడు నెలల క్రితం మృతి చెందాడు. నాటి నుంచి ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతు మానసికంగా కుంగిపోయాడు. ఉదయం 6.30 గంటల సమయంలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన రాము రేకుల షెడ్‌లో తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధరా ్యప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ-2 టి.అమర్‌సింగ్ తెలిపారు.

## కొనసాగుతున్న ఓం ఓటింగ్ ప్రక్రియ

చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఆదివారం తూప్రాన్‌పేట, మల్కాపురం, నాగారం, తంగడపల్లి గ్రామాల్లో 85 ఏళ్ల వయస్సు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకు వెళ్లి 20 మందితో ఓటు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్, ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, మైక్రో అబ్జర్వర్ నవీన్, పోలీసు సిబ్బంది సందీప్, రెవిన్యూ సిబ్బంది ఎండి.ఆజాం, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి

చండూరు,5మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోగల ఉడతలపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన గాలి వర్షానికి బుషిపాక హస్సేన్‌కు చెందిన ఆవు పిడుగుపడి మృతి చెందినట్లు గ్రామస్తులు, గ్రామ మాజీ సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం తెలిపారు.

# రాష్ట్రస్థాయి బీసీ సదస్సును జయప్రదం చేయండి



**అనంతగిరి, ప్రభాతవార్త :**
ఈ నెల 7వ తేదీన హైదాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉదయం 10 గంటలకు జరగనున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ దూళిపాళ ధనుంజయనాయుడు ఆదివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇటీవల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టబోమని స్పష్టంగా ప్రకటించారని, అందువలన రానున్న ఎన్నికల్లో బీసీలు అనుసరించాల్సిన ఎన్నికల ఎత్తుగడ కొరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య బీసీ నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు. తప్పనిసరిగా బీసీలకు కేంద్రంలో మంత్రిత్వ శాఖను కేటాయించే పార్టీకి, ఏటా బడ్జెట్‌లో రూ.2లక్షల కోట్లు బీసీల అభివృద్ధికి కేటాయించే పార్టీకి, దేశవ్యాప్తంగా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామన్న హామీ ఇచ్చే పార్టీకు ఓటు వేసే దిశగా బీసీలను చైతన్య పరిచేందుకు ఈ సమావేశం ఉద్దేశమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా, నేటికి బీసీలు యాచించే పరిస్థితుల్లోనే ఉన్నారని, యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయి వరకు ఎదగాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో పాటుఊ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రా సత్యనారాయణ హాజరవుతున్నారని తెలిపారు. పత్రిక ప్రకటన విడుదల చేసిన వారిలో బీసీ సంఘం సూర్యాపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఇనుగుర్తి వెంకటరమణాచారి, కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య, మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి అన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు

-గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం
-కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నాం
-ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలగా గుర్తింపు
-అందరి సహకారంతో కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి



కోదాడరూరల్, ప్రభాతవార్త : కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై ఇటీవల వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కళాశాల చైర్మన్ డా.నీలా సత్యనారాయణ అన్నారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నామని అన్నారు. కళాశాల ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. విద్యాప్రమాణాల్లో లోటుపాట్లు ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఏడాది ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల సమయంలో కళాశాలపై పనిగట్టుకుని కొద్దిమంది వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాలను ఆయన ఖండించారు. వ్యక్తిగత కారణాలతో విద్యాసంస్థపై దుష్ప్రచారం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు వాస్తవ విషయాలను గ్రహించాలని కోరారు. గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయమైన విద్యనందించడమే విద్యాసంస్థ లక్ష్యమని అన్నారు. విద్యాసంస్థల ఆదరించి విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. తమ వ్యక్తిగత కక్షలతో కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం కలిగించవద్దని వేడుకుంటున్నట్లు తెలిపారు. తన తన వల్ల నష్టపోయామని భావించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిలో మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. సమాజంలో తన గౌరవాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో తనపై, కళాశాలపై దుష్ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపించారు.

## ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**నడిగూడెం, మే05, ప్రభాతవార్త :**
ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఈ విద్యాసంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది జిల్లాలో 5,116మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ప్రథమ సంవత్సరంలో 3,357 మంది, ద్వితీయ సంవత్సరంలో 2,259 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. వీరు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు ఫీజు కూడా చెల్లించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం మూడు గంటల పాటు ప్రత్యేక తరగతులు చేపట్టి ఫెయిల్ అయిన సబ్జెక్టులలో విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు ఎంసెట్, నీట్‌లో ఆసక్తి ఉన్న వారికి ఇంటర్‌బోర్డు అధికారులు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. రసాయనిక శాస్త్రం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, తదితర అంశాలలో బోధించనున్నారు. ప్రత్యేక తరగతులను ఫెయిల్ అయిన ఇంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేలా చూసుకోవాలని అన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరకరం

**మునగాల, ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ఒక రోడ్‌షోలో పాల్గొన్న సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై సంక్షేమ పథకాలు అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క మహిళ ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగించుకుంటున్నారని, అవసరమైతే మీరు కూడా బస్సులో ప్రయాణించవచ్చునని అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని బీఆర్ఎస్ మండల నాయకులు వేమూరి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు, ప్రజలకు ఇస్తామన్న పథకాలపై, హామీలపై ప్రశ్నించడం సహజమని, అదేవిధంగా ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా అధికార పార్టీని నిలదీయడం సహజమని, అంతమాత్రాన ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని భరోసాకల్పించి రాజకీయంగా లబ్ది పొందే విధంగా ప్రచారాలు ఉండాలి తప్ప ప్రతిపక్ష నాయకులపై అనుచిత వ్యాఖ్యల చేయడం దురదృష్టకరమని రాజకీయాలలో హుందాగా వ్యవహరించి, నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని హితవుపలికారు. ప్రజాప్రతినిధులు, ఇలాంటి వ్యాఖ్యలు చేసి సమాజానికి తప్పుడు సంకేతాలు ఇవ్వడం బాధాకరమని అన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

**నడిగూడెం, మే05, ప్రభాతవార్త :**
ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నెలలో భూసార పరీక్షలు చేయించుకోవాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మఙుగూరు గోపయ్య కోరారు. వ్యవసాయ భూమిలో మట్టి నమూన సేకరించి తనకు ఇస్తే వరినార్లు కోసే సరికి సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తామని అన్నారు. స్వచ్ఛందంగా భూసార పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. నేల ఆరోగ్యం భవిష్యత్తులో ఏ విధమైన ప్రకృతి పద్ధతిని పాటించాలి అన్నది వివరిస్తామని అన్నారు. మే నెల భూసార పరీక్షలకు అనుకూలమైనందున వినియోగించుకోవాలని కోరారు.



## రహదారి నిర్మాణంలో జాప్యంతో ఇక్కట్లు

**నడిగూడెం, మే05, ప్రభాతవార్త :**



మండలంలోని రత్నవరం గ్రామం నుంచి ఆకుపాముల వరకు రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగు తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. 9 కిలోమీటర్ల దూరం రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కొంతకాలంగా రోడ్డు తవ్వి వదిలేయడంతో కంకర తేలి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారి గుండా మండలంలోని 15 గ్రామాలకు, కోదాడకు వాహనాలు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. కంకర తేలి గుంటలు పడి అధ్వానంగా మారడంతో ద్విచక్రవాహన చోదకులు కిందపడి ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అవినీతిపరులు జైలుకు వెళ్లడం ఖాయం

..మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావడం ఖాయం
...మధ్యప్రదేశ్ ఇన్చార్జ్ మురళీధర్‌రావు



**చండూరు,5మే,ప్రభాతవార్త:** దేశంలో అవినీతిపరులు ఎక్కడ ఉనాన జైలుకు వెళ్లడం ఖాయమని మధ్యప్రదేశ్ ఇన్చార్జ్ మురళీధర్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గట్టుప్పల్, చండూరు రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో ఈ సారి కాషాయ జెండా ఎగరడం ఖాయం అన్నారు.దేశంలో 80కోట్లమందికి ఉచితంగా రేషన్ ఇచ్చిన ప్రభుత్వం బిజెపి అన్నారు.రాష్ట్రంలో రైతులందరికీ ఎరువులను సక్రమంగా అందించిన ఘనత బిజెపి దక్కిందన్నారు.బూర నర్సయ్యగౌడ్‌కు మంచి ఆధరాభిమానాలు ఉన్నాయని , మూడోసారి మోది ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.తెలంగాణలో అత్యధిక స్థానాలు భాజపా గెలవబోతుందని అన్నారు.బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని, మరోసారి అవకాశం ఇవ్వాలని ,పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి,ఉపాధ్యక్షులు సోమ నరసింహా, అధ్యక్షుడు దూడల భిక్షం,మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, దూస గణేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

**మేళ్లచెరువు మే 5 ప్రభాతవార్త**
స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్య నమస్కరములు, హారతులు ఘనంగా జరిగాయి. శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయంలో ఆదివా రం సందర్భంగా ప్రత్యేక జలాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరిగిరినాథుని రంగభట్టరాచార్యు లు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నారీశక్తి సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపాక వైష్ణవి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల



క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

## రాజాపేటలో 25 మందికి హోమ్ ఓటింగ్ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో 25 మందికి ఆదివారం హోం ఓటింగ్ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు చేపట్టారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు వేసే పరిస్థితిలో లేని 25 మందికి ఎన్నికల అధికారులు అవకాశం ఇవ్వగా ప్రత్యేక ఎన్నికల అధికారుల బృందం మండలంలోని పలు గ్రామాలలోని 25 మంది ఇంటికి వెళ్లి హోం ఓటింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఓ హరిప్రసాద్, ఓపీఓ తిరుమలరావు, ఆర్ఐలు సలీం, రమేష్, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, పార్వతి, ఆయా గ్రామాలలోని అంగన్వాడీ టీచర్లు, పోలీసులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిశ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీరియల్ ఇన్‌ఫ్రస్ట్రశ్చర్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి ఐఎఫ్ఎస్, ఎలెక్షన్ జనరల్ అబ్జర్వర్ ఆదిలాబాద్ రాజేంద్రవిజయ్ ఐఏఎస్‌లు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన కార్యనిర్వహనాధికారి భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి భాస్కరరావు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## అలరించిన రఘునాధపురం వాసి బిజ్జాల శివాని సంగీత విభావరి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన బిజ్జాల



నర్సింలు లలిత దంపుతల కుమార్తె బిజ్జాల శివాని బృందం నిర్వహించిన సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణతో అలరించింది. యాదగిరిగుట్ట కొండపైన దేవస్తానం వారి ఆధ్వర్యంలో శనివారం రాత్రి ధార్మిక సంగీత సాహిత్య కార్యాక్రమంలో భాగంగా సర్వ నిది మ్యూజిక్ అకాడమీ చేపట్టిన కార్యక్రమంలో రఘునాధఫురం చిన్నారి బిజ్జాల శివాని బృందం పాల్గొన్నారు. గంటపాటు జరిగిన ఈ కార్యక్రమం అటు భక్తులకు ఇటు ఆలయ ఉద్యోగ అధికారులకు సంతోషాన్ని కలిగించింది. బిజ్జాల శివాని బృందం, స్వరనిధి మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులను ఆలయ అధికారులు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. బిజ్జాల శివాని కనపరిచిన ప్రతిభ పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

రాజాపేట ప్రభాతవార్త:



బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల 2005-2006 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బొందుగుల కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు తమ పూర్వజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వృత్తులను కుటుంబ స్థితిగతులను, మిత్రలందరూ పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రాజ మల్లయ్య, వేణు, సుజాత, సౌమ్య, సత్యవతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గురువుల ఆశీర్వాదం తీసుకొని జ్ఞాపికలు అందజేశారు. సామూహికంగా భోజనాలు చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో కలిసి తోటి స్నేహితులు ఆనందంగా గడిపారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీకి మద్దతు

పెన్‌పహాడ్,5మే,ప్రభాతవార్త:

దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సి న ఆవశ్యకత అవసరం ఉందని,పార్లమెంట్ ఎన్నికల్లో జనసమితి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ జన సమితి ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి కోరారు. తెలంగాణ రైతు జన సమితి జిల్లా కన్వీనర్ పానుగోతు సూర్యనారాయణతో కలిసి మండల పరిధిలోని నూర్జహాంన్‌పేట గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పటించాయని విమర్శించారు. దేశ ంలో రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్తున్న బిజెపికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి శేఖర్‌రెడ్డి, గుగులోతు వెంకటేశ్వర్లు, జాన్, శ్రవణ్; నరే ష్,మహేష్,పాల్గొన్నారు.

## యువత సేవా ధృక్పదంతో పని చేయాలి

త్రిపురారం,5మే,ప్రభాతవార్త:



యువత సామాజిక బాధ్యతతో అభివృద్ధిలో భాగస్వాములై సేవా ధృక్పదంతో పని చేయాలని ఎస్ఐ కైగూరి వీరశేఖర్ అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో మండంలోని సత్యనారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆదివారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల్లో విద్యార్థులు , వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణ,ప్రధాన కూడళ్లలో మొలిచిన పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్ సుమాలిని , రంజిత, ప్రశాంత్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు విద్యార్థి దశలోనే వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను నూతన ఆవిష్కరణలతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పటిష్ట పరిచేందుకు తాము నేర్చుకున్న విషయాలను గ్రామీణ ప్రాంత రైతులకు , యువతకు తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ,తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల కాలంలో జంగాల కాలనీకి చెందిన చింతల పులేందర్ మరణించారు. ఆ కుటుంబానికి రేగు సిద్ధులు 50 కేజీల బియ్యం ఆదివారం అందజేసి కుటుంబాన్ని పరామ ర్శించారు. ఈ కార యక్రమంలో ఎడ్ల బాలలక్ష్మి, కాకల ఉపేందర్, ఎర్ర గోకుల జశ్వంత్, సిరిపంగ మహేష్, చింతల సత్తయ్య, రాజు, కనకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొస్నారు.

# వడగండ్లు ఈదురుగాలులతో వర్షంభారీ నష్టం

మోత్కూరు ప్రభాతవార్త:





మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం జామ చెట్ల బావి కొండగడప మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈదురుగాళ్లతో రాళ్ల వర్షం కురవడంతో ఇండ్ల పైకప్పులు లేచిపోయి పలువురి కుటుంబాలకు తీవ్ర నష్టం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఒకేసారిగా ఆదివారం సాయంత్రం వాతావరణం మారి సాయంత్రం ఐదు గంటలకు భారీ ఈదురుగాళ్లతో రాళ్ల వాన కురిసింది. దీనితో కొండాపురం గ్రామంలో నీల నరసయ్య, సారగండ్ల జగన్నాథం, మన్నె పెద్ద సోమయ్య, బుచ్చి రాములు, మన్నె సత్యనారాయణ పలువురి కుటుంబాలకు చెందిన ఇండ్ల పైకప్పులు రేకులు లేచిపోయి సుమారుగా రూ.లక్ష ఆస్తినష్టం జరిగింఒది. మోత్కూర్ రహదారి వెంట ఈదురుగాళ్లతో కొత్త బస్టాండ్ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు కూలి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది. కొండగడప గ్రామంలో 10 కుటుంబాలకు చెందిన ఇళ్ల పైకప్పులు, వంటశాల రేకులు ఎగిరిపోయి. కొత్త బస్టాండ్ వద్ద మోహన్ రెడ్డి ఇంటి పైకప్పు పూర్తిగా లేచిపోయి సుమారు రూ.50వేలు నష్టం జరిగింది. ఈదురుగాళ్లతో కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈదురుగాళ్లకు కరెంటు స్తంభాలు కూలిపోయాయి. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొడినబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకోబు రెడ్డి, మర్రి అనిల్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగ శ్రీను, మండల నాయకులు దబ్బటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి ప్రభుత్వాన్ని కోరారు.

## కృషి యూత్ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ

అడ్డగూడూరు ప్రభాతవార్త:



వేసవి క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కృషి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతి నర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని డి.రేపాక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఆ గ్రామ కృషి యూత్ అసోసియేషన్ కల్చరల్, ఉన్న ఊరు కన్న తలిన సామాజిక చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారరు. ఈ సందర్భంగా వ్యవస్థాపక సభ్యులు మాట్లాడుతూ.. వేసవి సెలవులు వృధా కాకుండా ఇష్టమైన ఆటల్లో, పాటల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఆధునిక యుగంలో పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు, టీవీలకు అతుక్కుపోయి సమయం వృధా చేయకుండా శిక్షణ తరగతుల్లో పాల్గొని ఇష్టమైన ఆటను నేర్చుకొని క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషియూత్ సభ్యులు ముక్కాముల లింగమల్లు, సుధగాని వెంకటయ్య, ముక్కాముల మనోజ్ కుమార్, మొల్కాపురి వీరన్న, సూరారం నరేష్, భూపతి నరేష్, ప్రశాంత్, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

నేరేడుచర్లటౌన్ మే 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణంలోని పలువురు బిఆర్ఎస్‌కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్‌నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం రాత్రి నేరేడుచర్లలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, కౌన్సిలర్ వేమూరి నాగవేణి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, మత్స్య సహకార సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్య, ముకుందాపురం మాజీ సర్పంచ్ మల్లారెడ్డితోపాటు మాజీ వార్డు సభ్యులు, పలు గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## ఘనంగా పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

పెన్‌పహాడ్,5మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని అన్నారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2003-04పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యను నేర్పిన గురువులను సన్మానించి వారి యొక్క మార్గ నిర్దేశాలను, అభిప్రాయాలను, అమూల్య సందేశాలను విద్యార్థులు ఆలకించారు.ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితానుభవాలను,సంఘటనలు,చివరి బాల్యంలో పాఠశాలలో జరిగిన చిన్ననాటి సంఘటనలు గుర్తు చేసుకుంటూ వారి అనుభూతిని పంచుకున్నారు.ఆట పాటలతో ఆనందంగా ఉల్లాసంగా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ బ్యాచ్‌కు చెందాఇన విద్యార్థులు అందరూ కలిసి స్కూల్ లైబ్రరీకి కావలసిన సెల్ఫ్,టేబుల్స్ ,చైర్స్ తమ వంతు బాధ్యతగా అందించాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ బిసి సంఘం పట్టణ అధ్యక్షులు చిలకల మురళీయాదవ్ అన్నారు.అదివారం స్థానిక ఎమ్మెల్యే బిఎల్అర్ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల దాహార్తిన్ని తీర్చేందుకు చలివేం ద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడంతో వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం ప్రతి రోజు స్వచ్ఛమైన తాగునీటినిఅందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకో వాలన్నారు. అయన వెంట మాజీ కౌన్సిలర్ గిరిధర్,రాయచూరి నర్సింహ్మా, నరేష్, అప్పారావులున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీకి మద్దతు

పెన్‌పహాడ్,5మే,ప్రభాతవార్త:



దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన ఆవశ్యకత అవసరం ఉందని,పార్లమెంట్ ఎన్నికల్లో జనసమితి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని తెలంగాణ జన సమితి ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి కోరారు. తెలంగాణ రైతు జన సమితి జిల్లా కన్వీనర్ పానుగోతు సూర్యనారాయణతో కలిసి మండల పరిధిలోని నూర్జహాంన్‌పేట గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ,రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా సమస్యలు పట్టించుకోకపోగా ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పటించాయని విమర్శించారు. దేశంలో రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్తున్న బిజెపికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి శేఖర్‌రెడ్డి, గుగులోతు వెంకటేశ్వర్లు, జాన్, శ్రవణ్; నరేష్,మహేష్,పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా వీరమల్ల వెంకన్న

నూతనకల్,5మే,ప్రభాతవార్త:



నూతనకల్ గ్రామ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్య క్షునిగా వీరమల్ల వెంకన్న ఎన్ని కయ్యారు.ఉపాధ్యక్షుడిగా సాయిరెడ్డి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షాబాద్ ఉపేంద ర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ సమస్యలను పరిష్కరించి యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు,పాల్గొన్నారు.

# కామ్రెడ్ రాంశెట్టి బ్రహ్మాం ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 5 ప్రభాతవార్త

దివంగత కామ్రెడ్ రాంశెట్టి బ్రహ్మాం ఆశయ సాధనలో పార్టీ, కార్మికవర్గ సభ్యులంతా భాగస్వాములై ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్‌లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులో ఉన్న అమరజీవి రాంశెట్టి బ్రహ్మాం విశ్రాంతి ప్రాంగణం వద్ద ఆదివారం రాంశెట్టి బ్రహ్మాం 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంశెట్టి బ్రహ్మాం చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు సిపిఐ నాయకులు నివాళులర్పించారు. అనంతర ం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాంశెట్టి బ్రహ్మాం అతి సామాన్యమైన కుటుంబమైనా నాడు ప్రజా కార్మిక సమస్యల సాధనకై రాజీలేని పోరాటాలు చేశాడన్నారు. నమ్ముకున్న కమ్యూనిస్ట్ సిద్ధాతం కొరకు తన చివరి శ్వాస వరకు పోరాటం చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. హమాలీ యూనియన్ నాయకుడిగా ఉండి హమాలీ సమస యలపై పోరాటాలు నిర్వహించి కూలీ రేట్లు పెంచేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల రాష్ట్ర కార్యదర్శి కొపో ్రజు



సూర్యనారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు సోమగాని కృష్ణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, బంటు శ్రీనివాస్, కుక్కడపు శ్రీనివాస్, బ్రహ్మాం కుటుంబ సభ్యులు, ఎస్టీయు నాయకులు రామిశెట్టి వీరనారాయణ, రాంశెట్టి రాము, శాంతి, గుండా రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, హమాలీ నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఆర్డీవో శ్రీనివాసులు

హుజూర్‌నగర్‌టౌన్ మే 5 ప్రభాతవార్త



మే 13న ఎంపి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా హుజూర్‌నగర్‌లోని వీవీఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బా ్యలెట్ ఎన్నికల కేంద్రంలో ఓటు హకు ్కను వినియోగించుకోవాలని హుజూర్‌నగర్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్ ్డవో వి.శ్రీనివాసులు అన్నారు. నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 3నుంచి నేటి వరకు పోస్టల్ బ్యాలెట్‌ను మొత్తం 396 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని అలాగే హోం ఓటింగ్ ద్వారా 221 మంది తమ ఓటు హకు ్కను వినియోగించుకున్నారన్నారు. ఎన్నికల విధులలో భాగంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీస్, ఇతర సిబ్బంది ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని ఉన్నారని అలాంటి వారికి వారు కోరుకున్న ప్రాంతంలో పోస్టల్ ఓటు కేటాయించడంజరిగిందన్నారు. అందులో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వచ్చిన వారు ఈనెల 8లోపు హుజూర్‌నగర్ పట్టణంలోని వీవీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొని తమకు కేటాయించిన ప్రాంతంలో ఎన్నికల విధులకు హాజరు కావాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.శ్రీనివాసులు కోరారు.

# అకాల వర్షం అస్తవ్యస్తమయిన రోడ్లతో ప్రజల ఇక్కట్లు

### అకాల వర్షం ..అస్తవ్యస్తమయిన రోడ్లతో ప్రజల ఇక్కట్లు

### కాంట్రాక్టర్ వైఫల్యమే కారణం

### ఫిర్యాదులు అందినా పట్టించుకోని అధికారులు

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త

నిన్నటి వరకు భానుడి ప్రతాపంతో అట్టుడికిన నార్కట్‌పల్లి పట్టణంలో



ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన కొద్దిపాటి అకాల వర్షంతో నార్కట్‌పల్లి పట్టనంలోని పలు ప్రాంతాలు జలమయ్యాయి. అమ్మనబోలు క్రాస్ రోడ్డు నుండి ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ రోడ్డు వరకు వర్షం కారణంగా ప్రజలు ఇక్కట్లకు గురయ్యారు, పట్టణంలోని పలు ఇండ్లు నీట మునిగాయి.ఇటీవలి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ప్రణాళికలకు విరుద్ధంగా కాంట్రాక్టర్ అత్యుత్సా హంతో కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపరస్తుల స్వలాభం కోసం చేసిన పనుల కారణంగా ప్రణాళికా బద్ధంగా నిర్మించాల్సి న డ్రైనేజీలను నిర్మించకపోవడం, కొన్ని చోట్ల 50 ఫీట్లు, మరి కొన్ని చోట్ల ఇంటి యజమానుల వద్ద నుండి డబ్బులు తీసుకుని కొలతలకు తిలోదకాలు వదులుతూ వారికి అనువుగా డ్రైనేజీలు నిర్మించారు.కొన్ని ప్రాంతాలలో రోడ్డుకు ఎత్తుగా, మరి కొన్ని ప్రాంతాలలో రోడ్డుకు కిందకు నిర్మించడంవల్ల సామాన్యుల ఇండ్లు నీటమునిగాయి.ఇట్టి విషయమై అక్కడి ప్రజలు ఎన్నో మార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా, పత్రికలలో ప్రచురితమైనా వారు పట్టించుకోకపోవడం గమనార్హం.కొందరు స్వలాభాల కోసం వారు చెప్పిన మాటలు విని కాంట్రాక్టర్ ప్రణాళికలకు భిన్నంగా కల్వర్టులు నిర్మించడం వల్ల కొద్దిపాటి వర్షానికే మోకాళ్ళలోతు వరకు వర్షపు నీరు ఇండ్లలో నిండిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస ్తున్నారు. ఈవిధంగా వర్షపు నీరు ఇండ్లలోకి



వ్యాపారస్థలాలోకి చేరడంతో ఎంతో మంది ప్రజలు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ ్బం దులకు గురయ ్యారు. ముఖ్యంగా చిన్ననారాయ ణపురం రోడ్డు నుండి వచ్చే వరద నీరు పొంగి పొర్లడంతో పరిసర ప్రాంతాల ఇండ్లన్నీ నీటి మునిగాయి.ఇండ్లలోని వస్తువులు, విద్యుత్ ఉపకరణాలు పూర్తిగా జలమయమయ్యాయి. అదే విధంగా చిరువ్యాపారులు తమ తమ వ్యాపార సముదాయాలలో



ఉన్న వస్తువులు పూర్తిగా నీటమునిగాయని అందరికీ ఆస్తినష్టం వాటిల్లిందని వాపోయారు.బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో కూడా ఇదే సమస్య తలెత్తింది.ప్రభుత్వం , అధికారులు జోక్యం చేసుకుని కాంట్రాక్టరు నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఆస్తినష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని, ఇప్పటికైన అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టి రాబోయే వర్షాకాలం లోపు, జరిగిన తప్పులను సరిచేయాలని కోరుతున్నారు.గత సంవత్సరం కాలంగా రోడ్డు విస్తరణ పనులలో జరుగుతున్న తప్పుల విషయమై ఎన్నిసార్లు పత్రికలలో వచ్చినప్పటికీ అధికారులు దృష్టి సారించకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూతన ప్రభుత్వం హయాంలోనైనా స్థానిక ఎమ్మెల్యే, మండలానికి చెందిన మంత్రివర్యులు, నాయకులు జోక్యం చేసుకుని జరుగుతున్న మోసాలను కట్టడి చేసి ప్రజలకు మేలు చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు.




# బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త



రాబోయే పది రోజులలో ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరించి అందరూ బిజెపికి ఓటు వేయడానికి ప్రోత్స హించి బూర గెలుపుకు కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ , అసెంబ్లీ కోకన్వీనర్ మాదూరి ప్రబాకర్ రావు లు అన్నారు.శనివారం మండల అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ స్థాయి కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు.బూర నర్స య్య గౌడ్ భువనగిరి పార్లమెంటు సభ్యులుగా గెలవడం ఖాయమని ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, చామల సత్తిరెడ్డి, నడింపల్లి శ్రవణ్, మేడబోయిప శ్రీనివాస్, పంగ విజయ్, శంకర్, వడ్డెగోని రామలింగం, మండల నాయకులు వనం శంకర్, అక్కెనపల్లి సత్తయ్య, ఉడుతల శ్రీనివాస్, పిట్టల నాగన్న, చెరుపల్లి జయసింహ, కట్టంగూరు శ్రీహరి, చేసూరి రాజు , తులసి మహేశ్, బద్దం ప్రకాష్ రెడ్డి, శివకుమార్, శ్రీపతి రాకేష్, నడింపల్లి పార్థసారధి, జింకుల లింగస్వామి, పుల్ల రాజేందర్ రెడ్డి, రూపాని సతీష్, పనస ఉపేందర్, అంతటి రవి, పాలకూరి రమేష్, రావుల తిరుమలేష్, మల్లెబోయిన రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# యువత పార్టీకి బలంవారి సంక్షేమం కొరకు పెద్ద పీట

నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త



అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన యువత సంక్షేమమే లక్ష్యంగా వారి అభివృద్ధికి పార్టీ పెద్ద పీట వేస్తుందని వారి సేవలే పార్టీకి బలమని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ అన్నారు.భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆయనను కలిసి మండల ఎన్ఎస్‌యుఐ ముఖ్య నాయకులు శ్రీపతి గణేష్ , సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరగా ఎమ్మెల్సీ ఈ వ్యాఖ్యలను చేసస్తూ ప్రభుత్వం యువత సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని అన్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కేవలం మూడు రోజులు మాత్రమే అవకాశం పోస్టల్ బబ్యాలెట్ స్వీకరించిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలి. పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కోసం ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు గాను ఇక కేవలం 3 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, అందువల్ల ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కోసం నల్లగొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కింద ఇవ్వగలరు (6) ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ నెల 3 నుండి (శుక్రవారం) ప్రారంభమైన ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఈ నెల 8వరకు (బుధవారం) వరకు కొనసాగుతాయని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సూక్ష్మ పరిశీలకులు, పోలీసులు, పివో, ఏపీవో, ఇతర పోలింగ్ సిబ్బంది, ఎన్నికల విధులకై నియమించడిన ఇతర ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకుగాను, కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, ఇందులో భాగంగా వారు ఓటు వేసేందుకు నల్లగొండ జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో (6) ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవరకొండలో




ఎం. కె. ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, నిడమనూరులో తెలంగాణ మోడల్ స్కూల్, మిర్యాలగూడలో కేఎన్ఎం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, నల్లగొండలో కోమటిరెడ్డి ప్రతీక్ ంరెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, చండూరులో జడ్పీహెచ్ఎస్, నకిరేకల్‌లో తెలంగాణ షోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఉద్యోగులు వారికి కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వచ్చి ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్‌లో భాగంగా ఆధివారం నల్లగొండ పట్టణంలోని నాగార్జున కళాశాల ఆవరణలోని నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ రెసెప్షన్ సెంటర్ వద్ద ఉన్న స్ట్రాంగ్ రూంలో జరుగుతున్న ఈవీఎం కమిషనింగ్‌ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తతున్నాయా అనే విషయాలను సెక్టోరల్ ఆఫీసర్స్‌ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నల్లగొండ ఆర్‌డివో రవి ఉన్నారు.

# చౌటుప్పల్‌లో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల ఎన్నికల పరిశీలకుడు కుమార్ రాకేష్ రంజన్









**చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త :** ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర ఎన్నికల వ్యయ ఖర్చుల పరిశీలకుడు కముఆర్ రాజేష్ రంజన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం చౌటుప్పల్‌లో మండలంలో పర్యటించారు. స్థానిక బంగారిగడ్డలో ఓటర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఎవ్వరైనా ప్రలోభాలకు గురి చేస్తే ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలన్నారు. సివిజిల్ యాప్ గురించి వివరించారు. అనంతరం పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సందర్శించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ ఎస్. హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్, ఎస్ఐలు, ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు తదితరులున్నారు


# నాగారంలో గాలి వాన బీభత్సం

**వసుధ రైస్ మిల్లులో లేచిపోయిన రేకులు**

**తడిసిన మిషనరీ, ధాన్యం బస్తాలు**

**ఆరు లక్షల మేరకు ఆస్తి నష్టం**





**నాగారం, మే 5, ప్రభాతవార్త:** గాలి వాన సృష్టించిన బీభత్సానికి ఆదివారం నాగారం మండల పరిధిలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారి-365బి పక్కన ఉన్న వసుధా పారాబైల్ రైస్ మిల్లులో గాలివాన తాకిడికి వమిల్లు పైకప్పు రేకులు లేచిపోయి మిషనరీ కరెంటు ప్యానల్ తడవడంతో దాదాపు ఆరు లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగిందని మిల్లు యజమాని తెలిపారు. ఐకెపి కేంద్రాల వద్ద కొనుగోలు చేసి నిల్వచేసిన దాననయంలో దాదాపుగా 1500 బస్తాలు తడిసి ముద్దయినట్లుగా తెలిపారు. గాలి వాన ధాటికి మిల్లు మిషనరీ అంత అతలాకుతలం అయింది అని ఆయన వాపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

# అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవన్‌ను తొలగించాలని : ఎమ్మెల్యేకు వినతి

**చండూరురూరల్, 5మే, ప్రభాతవార్త:** చండూరు మండల పరిధిలోని ఉడుతలపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవన్‌ను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆయన వ్యక్తిగత క్యాంపు ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కావలి ఆంజనేయులు మాట్లాడుతూ టవర్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో చుట్టుపక్కల ట్రెడిషన్ ప్రభావం ఉంటుందని ,దానివల్ల ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. టవర్ నిర్మానాన్ని వెంటనే తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి టవర్ నిర్మాణాన్ని తొలగిస్తానని హామి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి యాదగిరి, కావలి సురేష్, సింగం కృష్ణ, కావలి రామలింగం, కావలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

